ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

అధికార భాష – తెలుగు భాష, సంస్కృతి అభివృద్ధి కొరకు అధ్యయన కమిటీ ఏర్పాటు ఉత్తరువులు జారీ.

యువజన అభ్యుదయ పర్యాటక మరియు సాంస్కృతిక (అ.భా) శాఖ

జి.ఓ.ఎంఎస్.నెం.10 తేదీ: 14.09.2016

ఉత్తర్వు:

భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు విజయవాడ దుర్గ ఘాట్ కేంద్ర కంట్రోల్ సెంట్రల్ లో చర్చించిన సమావేశంలో మరియు ముఖ్యమంత్రివర్యులు తేది: 29-08-2016న విజయవాడలో తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగిన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా సంస్కృతి అభివృద్ధి కొరకు అధ్యయన కమిటీ ప్రకటించారని తెలిపారు. కమిటీ నెల రోజులలో నివేదిక సమర్పించవలసివుంది మరియు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ నామ ఫలకాలు తప్పని సరిగా తెలుగులో ఉంటాయని ప్రకటించారు.

2. ప్రభుత్వం పై అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించిన తరువాత ఈ క్రింది సభ్యులతో, బాషా సాంస్కృతిక అభివృద్ధి అధ్యయన కమిటీ ఏర్పాటుకు ఆదేశించడమైనది.

1. గౌII పల్లె రఘునాధ రెడ్డి, భాషా సాంస్కృతిక శాఖ మంత్రి – చైర్మన్
2. గౌII మండలి బుద్ధ ప్రసాద్, ఉప సభాపతి, శాసనసభ – సభ్యులు
3. గౌII డాII పరకాల ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు, - సభ్యులు
4. డాII నాగులాపల్లి శ్రీకాంత్, ప్రభుత్వ కార్యదర్శి, సాంస్కృతిక శాఖ - సభ్యులు
5. డాII జి.వి. రామకృష్ణారావు, పురావస్తు శాఖ సంచాలకులు, - సభ్యులు
6. డాII డి. విజయ భాస్కర్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు. – సభ్య కార్యదర్శి.

౩. ఈ కమిటీ క్రింది విషయాలను అధ్యయనం చేసి, నెల రోజులలోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించవలెను.

1. సంస్థాగత నిర్మాణం మరియు చట్టాలు :

(అ) ప్రస్తుతం వున్న అధికార భాష చట్టం స్థానంలో తెలుగు భాష అభివృద్ధి అధికార భాష అమలుకు తెలుగు భాష ప్రాధికార సంస్థ చట్టం.

(ఆ) పురావస్తు శాఖ మరియు ప్రాచీన బాండాగారానికి సంబంధించిన సంస్థాగత ఏర్పాటు.

(ఇ) సాంస్కృతిక శాఖకు సంబంధించిన సంస్థాగత నిర్మాణం.

(త్రి.. చూ)

(ఈ) ప్రస్తుతం వున్న సంస్థల పునర్ వ్యవస్థీకరణ .

2. విభజన చట్టానికి సంబంధించిన సంస్థల విభజన (తెలుగు విశ్వవిద్యాలయం, తెలుగు అకాడమి)
3. విద్యా రంగంలో తెలుగు భోదించడానికి కార్యాచరణ ప్రణాళిక.
4. పాలనా రంగంలో పూర్తి స్థాయిలో తెలుగు వాడకాన్ని అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక.
5. సమాచార సాంకేతిక రంగంలో తెలుగు వినియోగంలో సిఫారసులు.
6. ప్రాచిన భాషా కేంద్రo ఏర్పాటుపై సిఫారసులు.
7. ఇతర రాష్ట్రాలు, దేశాలలో తెలుగు వారి భాషా / సంస్కృతి పరమైన సమస్యలపై సూచనలు.
8. తెలుగు, సంస్కృతిని అభివృద్ధి చెయ్యడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు మరియు కార్యాచరణ ప్రణాళిక.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారి ఉత్తర్వుల మేరకు, వారి పేరిట)

నాగులాపల్లి శ్రీకాంత్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (పూ.అ.బా), సాంస్కృతిక శాఖ

ఈ క్రింది వారికి:

1. గౌII శ్రీ పల్లె రఘునాధ రెడ్డి, భాషా సాంస్కృతిక శాఖామాత్యులు.
2. గౌII శ్రీ మండలి బుద్ధ ప్రసాద్, ఉప సభాపతి, శాసనసభ.
3. గౌII డాII పరకాల ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు.
4. డాII నాగులాపల్లి శ్రీకాంత్, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, సాంస్కృతిక శాఖ (పూ.అ.బా)
5. డాII జి.వి. రామకృష్ణారావు, పురావస్తు శాఖ సంచాలకులు.
6. డాII డి. విజయ భాస్కర్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు.

ప్రతి:

గౌII ముఖ్యమంత్రి గారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గారి వ్యక్తిగత కార్యదర్శి,

గౌII సాంస్కృతిక, సమాచార, పౌర సంబందాల శాఖ మంత్రి గారి వ్యక్తిగత కార్యదర్శి,

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి వ్యక్తిగత కార్యదర్శి,

ముఖ్య కార్యదర్శి (సాంస్కృతిక) (పూ. అ. బా) గారి వ్యక్తిగత కార్యదర్శి.

//ఉత్తర్వుల మేరకు పంపడమైనది//

విభాగాధికారి